క్లుప్తంగా

11కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని వినతి

నాగారం : మండల పరిధిలోని శాంతినగర్‌లో ప్రమాదకంగా ఇళ్ల మీదుగా వేలాడుతున్న 11కేవీ విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతూ నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ వలీ బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో నిర్వహించిన ముఖాముఖిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్.అక్బర్, పాషా పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను కలిసిన ఎమ్మెల్యే



మంద కృష్ణను సన్మానిస్తున్న సామేల్

తిరుమలగిరి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ బుధవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు చేశాడని అన్నారు. వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

భానుపురి : సూర్యాపేట ఆర్టీసీ డిపో పరిధిలో గురువారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు ఏమైనా సమస్యలు ఉన్నా, సూచనలు ఇవ్వాలన్నా 9959226306 నంబర్‌కు ఫోన్ చేయాల్సిందిగా కోరారు.

అంగన్‌వాడీకి చైర్లు అందజేత

తిరుమలగిరి : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నాగచారి కుమారుడు విశ్వ తేజ జన్మదినం సందర్భంగా బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రానికి బుధవారం 20 చైర్లను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సావాని సోమేష్, సెక్రటరీ గణేష్, ట్రెజరర్ రమేష్, వెంకటేశ్వర్లు, లయన్ జలగం రామచంద్రన్ గౌడ్, లక్ష్మయ్య, సుందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైట్లు పునరుద్ధరించాలని వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ బస్‌స్టేజీ వద్ద హైవేపై కొన్ని నెలలుగా పనిచేయని సెంట్రల్ లైట్లను పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్తులు, టీయూడబ్ల్యూజేహెచ్-143 యూనియన్ జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్యయాదవ్ బుధవారం ఎన్‌హెచ్ డీఈ రవీందర్, ఏఈలకు ఫిర్యాదు చేశారు. ఈ లైట్లు వెలగక అంధకారంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.

నల్లగొండ.. కోమటిరెడ్డి అడ్డా

అర్వపల్లి : నల్లగొండ గడ్డ ఎప్పటికీ కోమటిరెడ్డి అడ్డానేనని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. బుధవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. మంత్రి వెంకట్‌రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, రెండు పర్యాయాలు మంత్రిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. బీఆర్‌ఎస్ రైతు మహాధర్నాలో మంత్రిని కేటీఆర్ విమర్శించడం తగదన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని చెప్పారు. 10ఏళ్ల నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పూర్తి చేయకుండా బీఆర్‌ఎస్ నట్టేట ముంచిందని విమర్శించారు. ఏడాదిలో రూ. 2వేల కోట్లు వెచ్చించి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పనులు పూర్తి చేయించి లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్న ఘనత మంత్రి వెంకట్‌రెడ్డికే దక్కిందని చెప్పారు. ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ పేరుతో కోమటిరెడ్డి బ్రదర్స్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలను ఆదుకుంటున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేయవద్దని కోరారు.

నాగారం : మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని కాంగ్రెస్ జిల్లా నాయకుడు జాజుల వీరయ్య అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. 10ఏళ్లలో ఎంత రుణమాఫీ చేశారు, ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ నాయకులు మేల్కొని ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్‌కు సహకరించాలన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

అర్వపల్లి : జిల్లాలో ఉత్తమ తహసీల్దార్‌గా జక్కర్తి శ్రీనివాసులు, ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా తహసీల్దార్ కార్యాలయ సీఓ ఖమ్మంపాటి సైదులు అవార్డులు పొందడంతో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వారిని అధికారులు, సిబ్బంది సన్మానించారు. సన్మానించిన వారిలో ఏఓ పి. గణేష్, సీనియర్ అసిస్టెంట్ రామరాజు జలేందర్‌రావు, గిర్దావర్ పి. ప్రసన్న, ఏఈఓలు శోభారాణి, నేరెళ్ల సత్యం, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, జూనియర్ అసిస్టెంట్‌లు కంచగట్ల సరిత, మల్లేశ్వరి, రికార్డు అసిస్టెంట్ సువర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నిఘా నీడలో పల్లెలు

- ప్రజల సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
- నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న పోలీసులు



పెన్‌పహాడ్ శివారులో సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలిస్తున్న ఎస్‌ఐ గోపికృష్ణ

పెన్‌పహాడ్ : మండలంలో ప్రజలు, దుకాణాదారుల సహకారంతో పోలీసులు ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎస్‌ఐ గోపికృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అనంతారం క్రాస్ రోడ్డు, దూపహాడ్, లింగాల, మాచారం, పెన్‌పహాడ్, అన్నారం గ్రామాల్లోని ప్రధాన రహదారి వెంట, కూడళ్ల వద్ద మొత్తం ఎనిమిది కమ్యూనిటీ సీసీ కెమెరాలు అమర్చారు. ఆయా గ్రామాల్లోని దుకాణాల్లోనే డీవీఆర్, మానిటర్ రికార్డు అయ్యే విధంగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా కెమెరాల్లో రికార్డు అయ్యే వీడియో పోలీస్ స్టేషన్లలోని డీవీఆర్‌లో నిక్షిప్తం అవుతుంది. మిగిలిన గ్రామాల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

24గంటలు రికార్డింగ్..

సీసీ కెమెరాల ద్వారా గ్రామాల్లో 24గంటల నిఘా ఉంటుంది. కెమెరాల్లో రికార్డు అయ్యే వీడియో పోలీస్ స్టేషన్లలోని డీవీఆర్‌లో నిక్షిప్తం అవుతుంది. స్టేషన్‌లోనే ఈ కెమెరాల ద్వారా గ్రామంలో జరుగుతున్న విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.

నేరాల నియంత్రణకు దోహదం..

సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహద పడుతాయి. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో అల్లర్లు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. దీంతోపాటు తాగుబోతులు, ఆకతాయిల ఆగడాలకు కళ్లెం వేయవచ్చని పోలీసులు తెలుపుతున్నారు. గ్రామంలో దొంగతనాలు, దోపిడీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించవచ్చని అంటున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుండడం చాలా మంచి పరిణామమని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అల్లర్లు, నేరాలు తగ్గుతాయి



సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో అల్లర్లు చోటు చేసుకోకుండా ఉంటాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక చర్యలు నియంత్రించవచ్చు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఎనిమిది సీసీ కెమెరాలను ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ఏర్పాటు చేశాం. లింగమంతుల జాతరను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారి వెంట, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. మిగతా గ్రామాల్లో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.

– గోపికృష్ణ, ఎస్‌ఐ, పెన్‌పహాడ్

ఫార్మా కంపెనీని దూరంగా తరలించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భానుపురి : సూర్యాపేట పట్టణం శాంతినగర్‌లో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీని జనావాసాల నుంచి దూరంగా తరలించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. బుధవారం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం అక్రమ అనుమతి పత్రాలతో ఈ ఫార్మా కంపెనీని స్థాపించారని తెలిపారు. ఫార్మా కంపెనీ జనావాసాల మధ్య ఉండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. కంపెనీ యాజమాన్యం ప్రభుత్వ భూమిలో ఉన్న కాలువను కూడా కబ్జా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, సయ్యద్ హుస్సేన్, ఎస్కే సయ్యద్, మారసాని చంద్రకళ, సంతోషి, జయమ్మ, విజయ్‌రెడ్డి, మోహన్, కట్ల రమేష్, కల్పన, విజయ్, వీరబాబు, పద్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మద్ది మల్లయ్య అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చులకోసం సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ద్వారా మంజూరైన రూ.29 వేల సీఎం సహాయనిధి చెక్కును బుధవారం మల్లయ్యకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంగదుడ్ల మల్లయ్య, చల్లా వేణుధర్‌రెడ్డి, నోముల రమేష్, దేశిడి సందీప్‌రెడ్డి, కందుకూరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి



సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

చివ్వెంల : వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామానికి చెందిన రైతులు గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంటలు వేసిన రైతులు కరెంట్ కోతల కారణంగా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. 24 గంటల విద్యుత్ అందించకుండా, కొద్ది సమయం మాత్రమే ఇస్తున్నారని, దీని వల్ల రైతుల మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాష్పంగు సునీల్, కొణకంచి వీరభద్రయ్య, వీరబోయిన వెంకన్న, వేల్పుల వెంకన్న, మల్లయ్య, యల్లయ్య, వాసు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మాతకు మహా అభిషేకం



వాసవీ మాత ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

సూర్యాపేటటౌన్ : శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవీ మాత ఉత్సవ విగ్రహానికి వివిధ రకాల పండ్ల రసాలతో మహా అభిషేకం నిర్వహించారు. అంతకుముందు 108 కలశాలతో, పంచామృతాలతో సూర్యాపేట పట్టణంలో వాసవీ మాత మాలధారణ స్వాములు, మహిళలు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈగ వెంకటేశ్వర్లు, పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరినాథ్, ఈగ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సురేష్‌రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్‌రెడ్డి, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలుపుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే



పాలాభిషేకం చేస్తున్న గిరిజనులు, నాయకులు

నూతనకల్ : ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇటీవల నాలుగు పథకాలను అమలు చేయడంతో బుధవారం బక్కహేమ్లాతండా పరిధిలోని గిరిజనులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ, మూడ్ శంకర్ నాయక్, బంటు బద్రి, గుగులోతు వీరన్న, పాతులోతు దామోదర్, మూడ్ రవి, బాన్యానాయక్, గుగులోతు బద్యా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రైతులకు అందుబాటులో యూరియా

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు, మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, బి.చందుపట్ల, జి.తిర్మలగిరి గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని పేర్కొన్నారు. అవసరమైన రైతులు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జామెట్రీ బాక్స్‌ల అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలకు చెందిన గెజిటెడ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మల్లు ఉపేందర్‌రెడ్డి తన మనవడు అద్వైత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం జామెట్రీ బాక్స్‌లను అందజేశారు. అలాగే ఇటీవల మామిండ్లమడవ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బొమ్మల ద్వారా బోధన కోసం వాల్ పెయింటింగ్స్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోలి వెంకటకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలమైందని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గోపగిని వెంకన్న, పాడేటి లతీఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు కొండమీది గురువయ్య(90) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుడికి సీపీఎం మండల కమిటీ సభ్యుడు మద్ది అంజిబాబుగౌడ్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీది రాములు, చినపంగి లచ్చయ్య, చినపంగి వెంకన్న, కొండమీది మల్సూర్, రాయిశెట్టి తిరపయ్య, పిచ్చయ్య, చినపంగి రావులమ్మ, గోపిస్వామి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యాలయం, నర్సరీల పరిశీలన



కొమ్మాల గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీఓ గోపి

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంతోపాటు సెగ్రిగేషన్‌షెడ్, పల్లెప్రకృతి వనం, వన నర్సరీలను మండల పంచాయతీ అధికారి టి.గోపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. వన నర్సరీల్లో మొక్కలు ఎదిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



పెన్‌పహాడ్ : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది



చివ్వెంల : ఎంపీడీఓ కార్యాలయంలో..

పెన్‌పహాడ్ : మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే జీతాలు అందించాలని ఉపాధి హామీ సిబ్బంది బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నెలనెలా జీతాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ప్రతి నెలా ఒకటో తేదీన జీతం విడుదల చేయాలని కోరారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ మహేష్, టీఏలు ఏకస్వామి, రాంకుమార్ పాల్గొన్నారు.

అర్వపల్లి : పేస్కేల్ అమలు చేయాలని, పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ అర్వపల్లిలో ఉపాధి హామీ సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉపేందర్, సీఓల సంఘం రాష్ట్ర నాయకుడు బొబ్బిలి సుధీర్ రెడ్డి, ఈసీ నగేష్, టీఏలు యాదమ్మ, దీపిక, నాగమణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : పెండింగ్ జీతాలు చెల్లించి, పే స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఉద్యోగులు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఏలు విజయ్ కుమార్, భవాని, రమాదేవి పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : తమకు నెల నెలా జీతాలు ఇవ్వాలని కోరుతూ ఉపాధి హామీ ఉద్యోగులు బుధవారం ఎంపీడీఓ ఎండీ హాసీంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జీతాలు నెల నెలా రాకపోవడంతో నిత్యావసర సరుకులు కొనే పరిస్థితి లేదని తెలిపారు. పిల్లల ఫీజులు, బ్యాంకు ఈఎంఐలు కట్టలేక అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించడంతోపాటు ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ మల్లికార్జున్, టీఏ రాంబాబు, విజయ్, రాము, అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్లు లింగ నాయక్, శేఖర్, అంజమ్మ, ఎల్లమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తమకు పేస్కేల్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఉపాధి హామీ సిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కె.మారయ్యకు వినతి పత్రం అదజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, టీఏలు రాంనరేష్, సురేష్, ఈసీ ముక్కంటి, సీఓ విజయలక్ష్మి, ఎఫ్ఏలు మొగలగాని అంజయ్య, కొడవకంటి వెంకన్న పాల్గొన్నారు.

మద్దిరాల : పెండింగ్ వేతనాలను అందజేయాలని కోరుతూ ఉపాధిహామీ ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ గుండు వెంకన్న, ఈసీ చారి, టీఏలు అశోక్, మురళి, వెంకట్, ఫీల్డ్‌అసిస్టెంట్ శివయ్య, వీరన్న, శోభ, శోభన్ పాల్గొన్నారు.



నాగారం : ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది



మద్దిరాల : ఎంపీడీఓ కార్యాలయంలో..



ఆత్మకూర్ (ఎస్) : ఎంపీడీఓ కార్యాలయంలో..

బెల్ట్ షాపులు బంద్ చేయాలని ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్(ఎస్) : మద్యం మహమ్మారి కారణంగా పచ్చని పల్లెల్లో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను బంద్ చేయాలని కోరుతూ బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని ఏనుబాములలో గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బెల్ట్ షాపుల వల్ల యువత పెడదారిన పడుతున్నారని, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీకి మండల జేఏసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుబాముల గ్రామస్తులు తగుల జనార్దన్ యాదవ్, సీతారాములు, ఆంజనేయులు, నవీన్, సైదులు, నరేష్, శ్రీను, మహేష్, నాగరాజు, వంశీ, జేఏసీ మండల అధ్యక్షుడు భూపతి రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ చివ్వెంల మండల అధ్యక్షుడిగా అనిల్



చివ్వెంల : మండల బీజేపీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామానికి చెందిన మాధవరపు అనిల్ నియమితులయ్యారు. బుధవారం సూర్యాపేటలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఈ ఎంపిక చేశారు. ఆయను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేనితో పాటు జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా అభినయించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు అన్నపూర్ణ చారి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, దుర్గా ప్రసాద్ రెడ్డి, మల్లీశ్వరి, మల్లారెడ్డి, రమేష్, శిరీష, యాదమ్మ, రఘు, రామచంద్రయ్య, శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కిరణ్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన పోలెబోయిన కిరణ్ మూడవసారి పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యా రు. ఖమ్మంలో జరిగిన పీడీఎస్‌యూ సంఘాల విలీన సభలో ఈ ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం అర్వపల్లిలో కిరణ్ విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సింహాద్రి

భానుపురి : పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమి టీ సభ్యుడిగా సూర్యాపేట జిల్లాకు చెందిన పుల్లూరి సింహాద్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో నిర్వహించిన పీడీఎస్‌యూ వర్గాల విలీన సభలో ఆయనను ఎన్నుకున్నారు.

సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషి

నూతనకల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గౌడ సంఘం సొసైటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మండల కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు రూ. 2లక్షల 50వేల నగదును అందించనున్నట్లు తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్‌ను గౌడ సొసైటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ సంఘం అధ్యక్షుడు బూడిద మల్లయ్యగౌడ్, బండపల్లి శ్రీనివాస్, మొగుళ్ల శ్రీరాములు, లింగయ్య, వెంకన్న, సాగర్, బత్తిని నారాయణ, రమేష్, యాదగిరి, బుల్లేష్, సంపత్, మహేష్, వాసు, మారగాని నిఖిల, సైదులు, చందు, సోమయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఆత్మకూర్(ఎస్) : నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దంతాల దివ్య అన్నారు. 2025 జనవరి 1 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు అర్హులని తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌తో వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిక్షయ శివిర్ వైద్యశిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

అర్వపల్లి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం నిక్షయ శివిర్ ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్ మాట్లాడారు. టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాధి సంక్రమించు విధానం, నివారణ చర్యలు, టీబీ వచ్చిన వారికి చేపట్టే చికిత్సా విధానంపై తెలియజేశారు. ఈ సందర్భంగా 40మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లలిత, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎస్‌టీఎల్ఎస్ వెంకట్, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ గిరిజ, ఆశ కార్యకర్తలు శైలజ, జయమ్మ పాల్గొన్నారు.

నేడు మెగా వైద్యశిబిరం

కొమ్మాలలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి సహకారంతో సూర్యాపేటలోని ఆర్‌వీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు కుంటిగొర్ల శ్రీను, బాషపోలు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్యులు హాజరు కానున్నారని, ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పశుసంవర్ధక శాఖకు మంచి పేరు తేవాలి

కోదాడ : వెటర్నరీ ఉద్యోగులు కష్టపడి పనిచేసి పశుసంవర్ధక శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా పశువైద్యాధికారి డి. శ్రీనివాసరావు కోరారు. బుధవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సంఘం డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వెటర్నరీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.పెంటయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు వెంకటేశ్వరరావు, శేఖర్, చిరంజీవి, రవికుమార్ పాల్గొన్నారు.